ప్రయారిటీ భవనాలన్నీ సెప్టెంబర్ 15 నాటికీ పూర్తి కావాలి : కలెక్టర్

గడప గడపకు పనుల బిల్లులు వెంటనే అప్లోడ్ చేయాలి

విశాలాంధ్ర-విజయనగరం: ప్రభుత్వ ప్రయారిటీ భావనాలైన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ నిర్మాణాలు సెప్టెంబర్ 15 నాటికి ఎట్టి పరిస్థితిలోనూ పూర్తి చేయాలనీ కలెక్టర్ నాగలక్ష్మి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 30 నుండి ఈ భవనాలనుండే కార్యాలయాలు పని చేయాలనీ స్పష్టం చేసారు. లక్ష్యాలను చేరని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం స్టేజి అప్డేషన్ చేయాలనీ, పురోగతి కనపడాలని సూచించారు. కలెక్టరేట్ ఆడిటోరియం లో బుధవారం ఎంపిడిఓ లు, డి ఈ లు, ఎఈ లతో ప్రయారిటీ భవనాల పురోగతి పై మండల వారీగా భవనాల వారీగా సమీక్షించారు. గతంలో బిల్లుల చెల్లింపులు కాలేదని ఆలస్యం అయ్యాయని చెప్పే వారని, ప్రస్తుతం బిల్లులన్నీ పెండింగ్ లేకుండా చెల్లించడం జరిగిందని, ప్రతి మండలం నుండి లక్ష్యాల ను పూర్తి చేయడానికి వారి కార్యాచరణ ప్రణాళికను, టైం లైన్ ను చెప్పాలని, చెప్పిన గడువు లోగా పూర్తి చేయని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెల్లింపులు మొత్తం జరిగినా పనులు ఎందుకు పూర్తి కావడం లేదని ప్రశ్నించారు. ఏజెన్సీ లతో మాట్లాడి ఎప్పటికి పూర్తిచేస్తారో టైం లైన్ తీసుకొని, వారితో నిరంతరం పని చేయిం చాలన్నారు. ఇప్పటికే పూర్తిచేసిన భవనాలను వెంటనే ప్రారంభించడానికి చర్యలు తెసుకో వాలన్నారు. ఆన్లైన్ లో కంప్లీషన్ అని పెట్టారంటే భవనం ప్రారంభం కావల్సిం దేనని అన్నారు. జూలై నెలాఖరు నాటికీ అన్నిటిని పూర్తి చేయడానికి ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఫ్లోరింగ్, పెయింటింగ్, ఎలక్ట్రిసిటీ, తలుపులు, కిటికీలు అన్నీ పూర్తైన తర్వాతనే కంప్లేషన్ లో అప్లోడ్ చేయాలన్నారు. పూర్తి చేయకుండా అప్లోడ్చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలనీ, ఆలస్యం చేస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించ వలసి ఉంటుందన్నారు. ఎస్.ఈ పంచాయతి రాజ్ ప్రతి రోజు ప్రోగ్రెస్ ను సమీక్షించాలని, వారానికి ఒకసారి పూర్తి నివేదిక, ఖర్చుచేసిన నిధుల వివరాలను తనకు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి రోజు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వ హించాలని, మెటీరియల్ కొరత లేకుండా, చూడాలని సూచించారు. వ్యవసాయ పనులు మొదలైనందున రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు నిల్వ చేసుకునేలా స్థలం అవసరం ఉందని, ఆర్.బి.కె ల పై దృష్టి పెట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలనీ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం క్రింద చేపట్టిన పనులకు స్థానిక శాసన సభ్యులతో చర్చిస్తూ వెంటనే మొదలు పెట్టాలని, అలాగే వాటి బిల్లులను అప్లోడ్ చేయాలనీ తెలిపారు.

నాన్ ప్రయారిటీ పనులకు ఒక్కో మండలానికి రూ. 60 లక్షలు

నాన్ ప్రయారిటీ పనులకు సంబంధించి ఒక్కో మండలానికి ఉపాధి హామీ నిధులతో 60 లక్షల వరకు ఖర్చు చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఈ పనులకు కూడా రెండు రోజుల్లో ప్రతిపాదనలనుపంపించాలని ఎం.పి.డి.ఓ లకు సూచించారు. ఎక్కడెక్కడ అవసరం ఉందొ గ్రామ సభలను నిర్వహించి, ప్రజా ప్రతినిధుల సిఫార్సులతో వెంటనే ప్రతిపాదనలను పంపాలను తెలిపారు. సమావేశం లో జెడ్పీ సిఈఓ రాజ్కుమార్, సి.పి.ఓ బాలాజీ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రాజా, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ ఉమా శంకర్, పంచాయతి రాజ్ ఎస్.ఈ గుప్తా , జి.ఎస్.డబ్ల్యు జిల్లా కో ఆర్డినేటర్ నిర్మలా దేవి పాల్గొన్నారు.

ఓటు తొలగించేముందు నోటీసు ఇవ్వాలి : జేసీ

విశాలాంధ్ర-విజయనగరం: ఓటర్ల జాబితా నుంచి ఎవరిదైనా ఓటు తొలగించేముందు తప్పనిసరిగా నోటీసు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. మరణించిన ఓటర్ల పేర్లను కూడా, సంబంధిత కుటుంబానికి నోటీసు ఇచ్చిన తరువాత మాత్రమే తొలగించాలని స్పష్టం చేశారు. ఇచ్చిన నోటీసులను, దరఖాస్తులను తప్పనిసరిగా ఫైల్ చేయాలని సూచించారు. విజయనగరం నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధికారులకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బిఎల్ఓలదే కీలక పాత్ర అన్నారు. వీరు నేరుగా ఎన్నికల కమిషన్కు జవాబుదారీ అని స్పష్టం చేశారు. కమిషన్ నిబంధనలను తు.చ తప్ప కుండా అమలు చేయాలని, వాటికి అనుగుణంగా ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని సూచించారు. ఒక కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే పోలింగ్ బూత్ లో ఉండేలా చూడాలన్నారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని, యువ ఓటర్లకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ప్రతీ ఓటరుకు ఖచ్చితమైన చిరునామా, డోర్ నెంబరు ఉండాలని, దీనికి అనుగుణంగా ఓటర్ల జాబితాలను సవరించాలని చెప్పారు. ఈ నెల 21 నుంచి ప్రారంభించనున్న ఇంటింటి సర్వే సమగ్రంగా నిర్వహించాలని, ప్రతీ ఇంటికీ వెళ్లి వివరాలను నమోదు చేయాలని జెసి ఆదేశించారు. ఈ శిక్షణాలో ఇఆర్ఓ, ఎస్డిసి సూర్యనారాయణ, విజయనగరం తాశిల్దార్ కె.శ్రీనివాసరావు, ఎన్నికల డిటిలు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే ప్రజల భవిష్యత్తుకి గ్యారంటీ

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే ప్రజల భవిష్యత్కు గ్యారెంటీ అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ యువనేత గొంప క్రిష్ణ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం, మినీ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమాన్ని మండలంలోని చిన్నకండేపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులైన మెరపురెడ్డి శ్రీను (గ్రామా పార్టీ ప్రెసిడెంట్), గణేష్ తదితరులను కలుసుకున్నారు. అనంతరం క్రిష్ణ మాట్లాడుతూ మేనిఫెస్టో "భవిష్యత్తుకు గ్యారంటీ" నినాదంతో పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), జుత్తాడ రామసత్యం (మండల పార్టీ సెక్రటరీ), ఆదారి ఉమామహేశ్వరరావు (గోపాలవల్లి సర్పంచ్), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), కోరుకొండ శ్రీనివాస్ రావు (వాసి మాజీ సర్పంచ్), మండా త్రినాధ్ (మామిడిపల్లి పార్టీ ప్రెసిడెంట్), మాదిబోయిన మంగరాజు (ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), ఇందుకూరి శ్రీనిరాజు, చిన్నకండేపల్లి గ్రామం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై డిప్యూటీ మేయర్లు ఆరా



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 23వ డివిజన్ వైష్ణవ వీధి నుండి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయా యాదవ్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అందుతున్నాయి, ప్రజాస్పందన ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు. పథకాలు పొందలేని వారి ఇళ్లకు కూడా వెళ్లి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృతంలో వైసీపీ ప్రభుత్వ విధానాలను వివరిస్తూ ముందుకు సాగారు. స్థానిక సమస్యల పైన ఆరా తీశారు.వాటి పరిష్కారానికి అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ముచ్చులయా యాదవ్ మాట్లాడుతూ అవినీతి రహితంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పథకాలు నిష్పాక్షికంగా పారదర్శకంగా అందుతున్నాయా లేదా అని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అడిగి తెలుసుకోవడం గొప్ప సాహసోపేతమైన విషయమని అన్నారు. నవరత్నాల అమలులో భాగంగా ప్రతి ఇంటికి ఏదో ఒక ప్రభుత్వ పథకం అందిస్తూ ప్రజల మన్న నలను జగన్మోహన్ రెడ్డి చూరగు ంటున్నారని అన్నారు. అందుకే ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజా స్పందన అనూహ్యంగా లభిస్తుంద న్నారు. అర్హత ఉంటే చాలు పథకాలన్నీ అందే విధంగా చూడడం వైసిపి ప్రభుత్వ విధానమని అన్నారు. స్థానిక వైసిపి నాయకులు కేదార శెట్టి లక్ష్మణమూర్తి మాట్లాడుతూ తమ డివిజన్లో అర్హులైన వారందరికీ పథకాలు అందే విధంగా చూస్తున్నామన్నారు. అలాగే డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో తమ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఎక్కడ ఏ సమస్య లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ శశి భార్గవి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో 11రకాల సేవలతో ప్రజలు సంతృప్తి

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో జగనన్న సురక్షలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల ధృవపత్రాలను అందజేయడం జరుగుతోందని తహశీల్దార్ జి. హేమంత్కుమార్, ఎంపిడివో ఎం.సతీష్లు తెలిపారు. సురక్ష శిబిరాల నిర్వహణలో భాగంగా బుధవారం మండలంలోని జామి సచివాల యం-2లో తహశీల్దార్ బృందం, అలమండ సచివాలయంలో ఎంపిడివో బృందంలు శిబిరాలను నిర్వహించారు. ముందుగా మంజూరైన ధృవ పత్రాలను లబ్ధిదారులకు అందజేసారు. గ్రామ సర్పంచ్లు చిప్పాడలక్ష్మి,(జామి), కోటపాపమ్మ (అలమండ)ల చేతుల మీదుగా వీటిని అందజేసారు. అలమండలో కార్యక్రమానికి వైస్ఎంపిపి గేదెల వెంకటరావు హాజరుకాగా, జామిలోని శిబిరానికి మండల జెసిఎస్ కన్వీనర్ ఎస్.చంద్రునాయుడు హాజరయ్యారు. జామిలోనపి కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లు పద్మ, ఇవో శ్రీదేవిలు హాజరయ్యారు.

కృష్ణ మాస్టారు కుటుంబీకులకు ఎమ్మెల్యేలు పరామర్శ



విశాలాంధ్ర-తెర్లాం: రాజాం మండలం ఒమ్మి గ్రామం వద్ద హత్యకు గురై మరణించిన ఎగిరెడ్డి కృష్ణ మాస్టారు చాలా ఏళ్లుగా తనతో ఏంతో సన్నిహితంగా ఉండేవాడని అలాంటి వ్యక్తి మరణ వార్త నా హృదయాన్ని కలచివేసిందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. బుధవారం కృష్ణ మాస్టారు కుటుంబీకులను బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు పరామర్శించి ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ కృష్ణ మాస్టర్ ని హతమార్చిన ముద్దాయిలను కఠినంగా శిక్షించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించామని తప్పకుండా హత్య చేసిన వారికి కఠిన శిక్ష పడుతుందని ఆయన తెలిపారు.కృష్ణ మాస్టారు ప్రజల కోసం,గ్రామ అభివృద్ధి కోసం ఆయన ఎంత తపన పడేవాడు తెలిసిన విషయమేనని ఆయన ఆశయాలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని, కృష్ణ మాస్టారు కుటుంబానికి,గ్రామానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

కృష్ణ మాస్టారు మరణం బాధాకరం : కంబాల జోగులు

కృష్ణ మాస్టారు కుటుంబీకులను రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు బుధవారం పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ మాస్టారు ఉద్దవోలు గ్రామం అయినప్పటికీ రాజాంలో ఉంటూ తనకు కొన్నేళ్లుగా పరిచయమని అలాంటి మంచి వ్యక్తి మరణించడం చాలా బాధాకరమని తెలిపారు. అంత కిరాతకంగా హతమార్చిన నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చూడాలని పోలీస్ శాఖ వారికి సూచించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల ఎంపీపీ,జడ్పిటిసి,వైస్ ఎంపీపీ,వైసీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

బోరు బావికై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల శంకుస్థాపన



విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సోంపురం గ్రామంలో గల ఎస్సీ కాలనీ లో ఏర్పాటు చేయనున్న బోరు బావికి బుధవారం స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. బోరు బావి ఏర్పాటుకు మండల పరిషత్ నిధుల నుండి రూ.లక్ష రూపాయలు నిధులు మంజూరు జరిగిందన్నారు. బోరుబావి ఏర్పాటుతో తాగునీరు సమస్య నెరవేరుతుందని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు,జడ్పిటిసి శానా పతి అప్పారావు,వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి,మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, జేసిఎస్ మండల కన్వీనర్ నిరుజోగి శ్రీను, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను,పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇన్చార్జ్ మెరపల సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ,సచివాలయ కన్వీనర్ టి.మల్లేశ్వరరావు, మండ లంలోని సర్పంచ్లు, ఎంపీటీసీలు, కన్వీనర్లు,నాయకులు, కార్య కర్తలు, అధికారులు ఎంపీడీవో పట్నాయక్, ఉప తహసీల్దార్ సన్యాసినాయుడు, విద్యాశాఖ అధికారి బాల భాస్కరరావు, పంచాయతీ రాజ్ జే.ఈ మహమ్మద్ ఆలీ. సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు, మిగతా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇంటింటి కొళాయి పనులకు భూమి పూజ



విశాలాంధ్ర-గుర్ల: మండలంలో రాగోలు గ్రామంలో బుధవారం ఇంటింటా కొళాయి పనులకు ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, భూమి పూజ చేశారు. ఇంటింటి కొళాయి పనులకు రూ. 55 లక్షలు మంజూరు జరిగిందన్నారు, ప్రతి ఇంటికి నాణ్యమైన సురక్షితమైన తాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, ఎంపీటీసీ సభ్యులు రామకృష్ణ, రమేష్, జమ్మపేట సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, గొలగం సర్పంచ్ కలిసేట్టి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

SOUTH INDIAN Bank
డోర్ నం.27-14-1, వార్డ్ నం.16, స్నేహ ఆర్కేడ్, దాసన్నపేట, విజయనగరం, ఏపీ-535002, ఇమెయిల్ ఐడి-br0991@sib.co.in

బ్యాంకులో తనఖాపెట్టిన బంగారు ఆభరణాల వేలం

బ్యాంకు నుంచి పొందిన బంగారు రుణాలు చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ ఈ కిందపేర్కొన్న రుణగ్రహీతలకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి విక్రయ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణ మొత్తాలను చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమైనందున తాకట్టులో ఉన్న బంగారు ఆభరణాలను "ఉన్నది ఉన్నట్లు ప్రాతిపదిక" & "ఏమి ఉంటే అది ప్రాతిపదిక" & "రికోర్స్ లేని ప్రాతిపదిక" పై దిగువ సంతకందారు ఆన్లైన్ వేలం నిర్వహిస్తున్నట్లు ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. కింద పేర్కొన్న విధంగా రుణగ్రహీత ఎకౌంట్ నంబర్ల కొరకు తేదీ :27-07-2023 మ॥12:00 గం.నుండి మ॥03:00 గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్లైన్లో వేలం నిర్వహించబడును.

వ. నం.	బంగారు రుణ ఖాతా నం.	పేరు	తనాఖా పెట్టిన తేదీ	తనఖాబంగారం బరువు (మొత్తం బరువు గ్రాముల్లో)	బంగారు రుణం మొత్తం
1	099165300002499	పిల్లా సత్యనారాయణ	15-11-2022	23.52	82,000/-

మరింత సమాచారం కొరకు దయచేసి ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్టైగర్)ను 6352632523/9023724780 పై సంప్రదించగలరు.

సం/- మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

నవజాత శిశువుల టికాలపై అవగాహన తప్పనిసరి



విశాలాంధ్ర-బొబ్బిలి : మాతా శిశు సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నవజాత శిశువులకు ఇప్పించే టికాల విషయం లో ప్రతి తల్లీ, గర్భిణీ స్త్రీలుఅవగాహన కలిగి ఉండాలని పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ కుమార్, ఎస్ఆర్ఐ హాస్పిటల్ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ పి రాంకుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఎస్ఆర్ఐ వైద్యశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాత శిశుకవసర్ సంరక్షణ లో భాగంగా తల్లులకు గర్భిణులకు నవజాత శివులకు టికాలు మరియు తల్లి పాల ఆవశ్యకత పై అవగాహన, పోషకాహార పంపిణీ కార్యక్రమం రోటరీ క్లబ్ కోసాధి కారి ఎన్నారై హాస్పిటల్ ఎండి క్లబ్ సెక్రటరీ శ్రీహరి లు నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థ జులై నెలను మెటర్నల్, చైల్డ్ హెల్త్ నెలగా నిర్వహిస్తూ వారి ఆరోగ్యంకొఱకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, దానిలో భాగంగానే టీకాలు- తల్లి పాలు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం బొబ్బిలి రోటరీ క్లబ్ నిర్వహిస్తుందని అన్నారు.ముఖ్య అధితులు వైద్యులు సునీల్ కుమార్, రామ్కుమార్ లు మాట్లాడుతూ నవజాత శిశువులు త్వరగా వ్యాధుల బారినపడతారని వాటి నుండి సంరక్షణకు టీకాలు ఇప్పించాలని బిసిజి, ఎం ఎం ఆర్, హైపటైటస్ బి తదితర టీకాలను బిడ్డలకు ఇప్పించాలని అన్నారు. అలాగే డాక్టర్ రామ్ కుమార్ మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు ఇవ్వడంలో అశ్రద్ధ చూపకూడదని బిడ్డ ఎదుగుదలకు, ఆరోగ్యానికి తల్లిపాలే శ్రేష్టమని అన్నారు.అనంతరం హాజరైన 55 మంది తల్లులకు, గర్భిణులకు పోషకాహారాన్నివైద్యులతో పాటు రోటరీ ప్రదినిధులు చంద్రకిషోర్, అప్పలరాజు లు పంపిణీ చేశారు.

నాణ్యత లోపాలపై సిబ్బందికి మెమోలు



విశాలాంధ్ర-సీతంపేట: మండలంలోని దోనుబాయి, దారపాడు, చిన్నపల్లంకి, పెద్ద పల్లంకి గ్రామాల్లో ఐటిడిఎ పీవో కల్పనకుమారి బుధవారం పర్యటించారు. దారపాడు గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి నాణ్యతలో లోపాలు ఉండడాన్ని గమనించారు. అదే విధంగా దోనుబాయి రైతు భరోసా కేంద్రాన్ని కూడా పరిశీలించారు. అక్కడ కూడా నాణ్యత లోపాలు ఉండడంపై సంబంధిత పంచాయతీ రాజ్ ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వర్క్ ఇన్స్పెక్టర్ లకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. అంతే కాకుండా వారం రోజుల్లో చివరిదశ పనుల్లో ఉన్న భవనాలను వెంటనే పూర్తి చేసి అప్పగించాలని అన్నారు. దోనుబాయి గ్రామ సచివాలయ భవనం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.చిన్నపల్లంకి, పెద్ద పల్లంకి గ్రామాలను పరిశీలించారు. చిన్నపల్లంకి గ్రామంలో మలేరియా, డెంగ్యూ కేసులు ఎక్కువగా ఉన్నప్పటికీ రిపోర్ట్ లో తక్కువ కేసులు ఉన్నట్టు చూపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై మెడికల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామంలో మళ్లీ మలేరియా, డెంగ్యూ కేసులు రాకుండా అన్నిరకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరిట్ కార్డులు జారీ

విశాలాంధ్ర-పార్వతీపురం : విద్యార్థులకు నేషనల్ స్కాలర్ షిప్ మెరిట్ కార్డులను జారీచేయనున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరిలో జరిగిన నేషనల్ స్కాలర్ షిప్లో అర్హత పొందిన వారికి మెరిట్ కార్డులు జిల్లాకు చేరాయని ఆయన తెలిపారు. విద్యార్థులు గాని, ఆయా పాఠశాలల సిబ్బంది జిల్లా విద్యాశాఖధికారి కార్యాలయానికి వచ్చి మెరిట్కార్డులను పొందాలని డిఈఓ సూచించారు. నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ మళ్ళీ త్వరలో మొదలవుతుందన్నారు. స్కాలర్ షిప్ కి ఎంపికైన ప్రతీ విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ బ్యాంక్ లో విద్యార్థి పేరు, తల్లి లేదా తండ్రితో ఉమ్మడిగా ఖాతాను తెరవాలని సూచించారు. ఆధార్ కార్డు జత చేయాలన్నారు. సేవింగ్ అకౌంట్ మాత్రమే ఉండాలని చెప్పారు. విద్యార్థి పేరు, తండ్రి పేరు, పుట్టిన తేది మెరిట్ కార్డు లో ఉన్నట్టే, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకంలో ఉండాలని, అప్పుడే స్కాలర్ షిప్ డబ్బులు ఖాతాలో జమ అవుతాయని వివరించారు. వివరాలకు సంబంధిత హెచ్ఎంను, సిబ్బందిని సంప్రదించాలన్నారు.

తెలంగాణ వలే ప్రతి రైతుకు ఎకరాకు రూ.10వేలు సాగు సాయం చేయాలి

ఆగస్టు 7న చలో విజయవాడను జయప్రదం చేయండి

ఏపీ రైతుసంఘం రౌండ్టేబుల్ సమావేశం పిలుపు

విశాలాంధ్ర-బెలగాం: కనిపించకుండా రైతును జలగలా పీడించడమే పాలకుల నైజం అని ఇది మహాభారత కాలం నుంచే ఉన్న నగ్న సత్యం అని కనుక రైతు సమూహాలను ఐక్యం చేసి ఉద్యమించడం ద్వారానే రైతును కాపాడుకోగలమని ప్రముఖ కవి గంటేడ గౌరు నాయుడు పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు అధ్యక్షతన బుధ వారం అఖిలపక్ష రౌండ్టేబుల్ సమావేశాన్ని స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో నిర్వహించారు. పాల్గొన్న వక్తలు ఐక్యగలంతో మాట్లాడుతూ పాలకులు ఎన్నికల సమయంలో అధికారం కోసం పడరాని పాట్లు పడుతూ అన్ని వర్గాలకి ఆయా తైలాలు ఇస్తున్నవారు రైతు రక్షణ కోసం రైతు డిమాండ్లు నెరవేర్చడం పెద్ద సమస్య కాదని కచ్చితంగా న్యాయబద్ధమైన వీటిని సాధించుకున్నంత వరకు ఉద్యమించాలని అభిలషించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన తరహాలో మన రాష్ట్రంలో ప్రతి రైతుకు, కౌలు రైతుకు ఎకరానికి 10 వేల రూపాయలు సాగు సాయం అందించాలని, డా. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం (సి2ం50) మద్దతు ధరలు కల్పించి చట్టబద్ధత కల్పించాలని, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఉపకరణాలను 90శాతం సబ్సిడీతో అందించాలని, వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలనే ఆలోచనను ఉపసంహరించుకుని ఉచిత విద్యుత్ ను కొనసాగిం చాలని, అన్ని పంటలకు సర్వే నెంబరు యూనిట్ గా పంటల భీమా వర్తింపచేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, పెరుగుతున్న పంటల ఖర్చులకను గుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి రుణాలివ్వాలని, రైతు, కౌలు రైతులు అన్ని రకాల పంట రుణాలను 2.లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలని, కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తేవాలని, 50 సంవత్సరాలు పైబడిన రైతు, కౌలు రైతులకు ప్రతి నెలా 10 వేల రూపాయలు పింఛన్ అందించాలని, ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన ఆహార పంటలకు రూ.25 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు, ఉద్యాన పంటలకు రూ. లక్ష చొప్పున ప్రతి ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర వ్యాప్తంగా జరుపుతున్న దశల వారి ఉద్యమంలో భాగంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, అరసం జిల్లా అధ్యక్షులు చింత అప్పలనాయుడు, జనసేన పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, వ్య.కా.స జిల్లా కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి పి. సంగం, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరంగి గోపి నాయుడు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి పార్వతీపురం మండల అధ్యక్షులు శంకర్రావు పాల్గొన్నారు.

ఓటరు లిస్ట్ శుద్ధీకరణలో నిబంధనలు పాటించాలి



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఓటరు లిస్ట్ శుద్దీకరణ ప్రక్రియలో ప్రొసీజర్, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఇంటింటి సర్వే, ఓటర్ లిస్ట్ శుద్ధికరణ, ఒకే ఇంట్లో పది ఓట్లు కంటే ఎక్కువ గల వాటిపై విచారణ, యువతను ఓటర్ గా చేర్చుట, ఓటర్ లింగ నిష్పత్తి, నిరాశ్రయ ఓటర్ వివరాలు, వంద సంవత్సరాలు వయస్సు నిండిన ఓటర్లు, ఆదివాశి గిరిజన ఓటర్ వివరాలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఓటర్ తొలగింపు అంశానికి సంబంధించి ప్రతి ఓటు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని, దీనికి ఓటర్ నమోదు అధికారులు పూర్తి భాద్యత తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు పాల్గొన్నారు.

మిషన్ ఇంద్ర ధనుష్ త్వరితగతిన పూర్తి చేయాలి



విశాలాంధ్ర-బెలగాం : మిషన్ ఇంద్ర ధనుష్ సర్వే వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన 19వ వార్డులో వైద్య సిబ్బంది నిర్వహించిన ఇంటింటి సర్వేను బుధవారం పర్యవేక్షించారు. ఈ సర్వేలో ఐదు సం.లోపు పిల్లలు, గర్భిణీలకు సకాలంలో అన్ని టీకాలు వేయబడ్డాయా లేకపోతే ఎవరైనా డ్రాప్ఔట్స్, లెఫ్ట్ఔట్స్ ఉన్నారా గుర్తించాలని, సచివాలయాల వారీగా వారి పరిధిలో ఉన్న మొత్తం ఇళ్లను సర్వే జరిపి త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజూ ఎన్ని ఇళ్లను సర్వే చేశారు, టీకా వేయబడని వారిని ఎవరినైనా గుర్తించారా తదితర నివేదికలను ఇవ్వబడిన ఫార్మాట్ లో ప్రతిరోజూ జిల్లా కార్యాలయానికి ఆన్లైన్ లో పంపాలని, వీటికి సంబంధించి మైక్రో ఏక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. టీకా కార్యక్రమం మరింత సమగ్రంగా జరిపి తట్టు, రుబెల్లా వ్యాధులను పూర్తి స్థాయిలో నిర్మూలించడం ఈ మిషన్ ఇంద్ర ధనుష్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అదేవిధంగా 18,19 వార్డులకు చెందిన అంగన్వాడీ కేంద్రంలో వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని డిఐఒ జగన్మోహనరావు పరిశీలించారు. టీకా కార్డులు, రికార్డులు పరిశీలించారు. అక్కడ పిల్లల తల్లులతో మాట్లాడి పిల్లల ఆరోగ్య పరిశీలన చేసి, తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, ఎఎన్ఎం ఉమామహేశ్వరి, అంగన్వాడీ సిబ్బంది జ్యోతి, కుమారి, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జూనియర్ గెస్ట్ అధ్యాపకులను సత్వరమే విధుల్లోకి తీసుకోవాలి : సీపీఐ



విశాలాంధ్ర-బెలగాం : ప్రభుత్వ జూనియర్ గెస్ట్ అధ్యాపకులను సత్వరమే విధుల్లోకి తీసుకోవాలని, ప్రభుత్వ జూనియర్ గెస్ట్ అధ్యాపకుల తొలగింపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోటజీవన్న డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరంగి గోపీనాయుడు లతో కలసి స్థానిక సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ అధ్యాప కులుగా పనిచేస్తున్న వేలాదిమంది లెక్చలర్లను తొలగిస్తున్నట్లు, వారి స్థానంలో కొత్తగా నోటిఫికేషన్ ఇస్తున్నట్లు నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఈ నిర్ణ యాన్ని సత్వరమే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుని తొలగించిన అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వమని, ఉపాధిని కల్పించాల్సిన పాలకులు హక్కులను హరిస్తున్నారని వారు ఆరోపించారు. వాస్తవానికి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను అనేక సంవత్సరాలు గడిచినా భర్తీ చేయకుండా మీనమేషాలు లెక్కిస్తున్నదని వారు ధ్వజమెత్తారు. ఇన్ని సంవత్సరాలు గెస్ట్ అధ్యాపకులతో పనిచేయించుకున్నారని, గెస్ట్ అధ్యాపకులంతా రేపోమాపో శాశ్వత ఉద్యోగులుగా అవిర్భవిస్తారనే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అప్రజాస్వామికమని, రాజ్యాంగానికి వ్యతిరేకమని వారు ఆరోపించారు. 2015లో కేవలం రూ.10వేలతో ఉద్యోగం ప్రారంభించిన అధ్యాపకులు, 2018నాటికి 21వేల రూపాయలకు చేరారని, ఈ తరుణంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నదని అన్నారు. తప్పుడు నివేదికలను ఓ కమీషనర్ రాష్ట్ర ప్రభుత్వం కు పంపిస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మరల మెరిట్ నోటిఫికేషన్ ద్వారా అధ్యాపకులను భర్తీచేస్తామని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. ఈ తొలగింపు కారణంగా వేలాది కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతారని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేనియెడల అధ్యాపకుల పక్షాన సిపిఐ, ఎఐవైఎఫ్ లు కలసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

మెనూ సక్రమంగా అమలు జరగాలి

గిరిజన సంక్షేమ డిడి శ్రీనివాస్



విశాలాంధ్ర-కురుపాం: ఆశ్రమ పాఠశాలలు, గిరిజన సంక్షేమ వసతిగృహాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెనూ క్రమం తప్పక అమలు కావాలని గిరిజన సంక్షేమ శాఖ డిడి కె.శ్రీనివాసరావు ఆదేశించారు. ప్రధాన ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో డిడి సమావేశం. స్థానిక ఎటిడబ్ల్యూఓకార్యాలయం లో బుధవారం గిరిజన సంక్షేమ శాఖ డిడి కె.శ్రీనివాసరావు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొత్త మెనూ ను సక్రమంగా అమలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో ఎటిడబ్ల్యూఓ చంద్ర బాబు, ఏ ఎం ఓ బి. శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో జరిగే రాష్ట్ర గిరిజన ఉత్సవాలు విజయవంతం చేయాలి

ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర



విశాలాంధ్ర -సాలూరు రూరల్: గిరిజన ఉత్సవాలను ఈ నెల 22, 23 తేదీల్లో విశాఖలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. రాష్ట్ర గిరిజన ఉత్సవాల పోస్టర్ ను సాలూరులో క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉప ముఖ్యమంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన సంస్కృతి పరిశోధన సంస్థ (ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్) నేతృత్వంలో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయంతో గిరిజన ఉత్సవాలను పెద్దఎత్తున జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో వి.ఎం.ఆర్.డి.ఏ చిల్డ్రన్ ఎరినాలో 22వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఉత్సవాలు ప్రారంభం అవుతాయని ఆయన చెప్పారు. రెండు రోజుల పాటు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఉత్సవాలు ఉంటాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో గిరిజన సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచారాలు, నృత్యాలు, సంగీతం, కళాఖండాలు, అరకు కాఫీ, మేంగో షో వంటివి ప్రదర్శించడంతో పాటు చిత్రలేఖన పోటీలు, గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సత్కారాలు ఉంటాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు పాల్గొంటారని ఆయన అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మిషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ జి. చినబాబు, ప్రొఫెసర్ సి.హెచ్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జగనన్న సురక్ష ద్వారా అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి.జోగారావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 12 13 14 సచివాలయాల పరిధిలోను, మండలంలోని డోకిశీల డీకేపట్నం సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ కుటుంబమూ కూడా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్న ఏకైక లక్ష్యంతో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలనే ఉద్దేశంతో ప్రజలకు ఎంతో ఉపయోగ కరమైన ప్రభుత్వ అధికారిక ధృవీకరణ పత్రాలను కేవలం వారం రోజుల వ్యవధిలోపలనే ప్రజల ముంగిటకే అధికార యంత్రాంగం వచ్చి ఉచితంగా అందచేసే గొప్ప కార్యక్రమం అని, ప్రజల యొక్క ప్రతీ అవసరాన్ని గుర్తించి పరిష్కరించే బాధ్యతాయుత ప్రభుత్వం మనది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ జగనన్న సురక్ష క్యాంప్ ద్వారా అవ్వలకు, తాతలకు, అన్నలకు, అక్కా చెళ్ళమ్మలకి, విద్యార్థులకు ఇలా ప్రతీ ఒక్కరికీ కూడా ఉపయోగపడే మహోత్తర కార్యక్రమం ఇది అని గతంలో రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఎన్నడూ ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టి రాష్ట్రంలో లక్షలాది మంది అర్హులకు అవసరం అయిన సేవలను అనుకున్న గడువు పరిధిలోనే అందించి ప్రజల విలువైన సమయం, డబ్బు వృదా కాకుండా చేయడమే కాకుండా అర్హులు అందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం ఒక గొప్ప విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, ఎంపీపీ మజ్జి.శోభారాణి, తాసిల్దార్ శివన్నారాయణ,వైస్ చైర్మన్ యిందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, సర్పంచులు ఎంపిటిసిలు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,అధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంపూర్ణ సమస్యల పరిష్కారానికై జగనన్న సురక్ష

ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్ర ప్రజల సమస్యలను సంపూర్ణంగా నెరవేర్చేందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాలని ఎమ్మెల్యే కడుకబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు అన్నారు. మండలంలోని సోంపురం సచివాలయంలో మండల ఉప తహసీల్దార్ సన్యాసినాయుడు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ రఘురాజులు హాజరయ్యారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 11రకాల సమస్యలను పరిష్కరించడంజరుగుతుందన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమంలో 948 మంది దరఖాస్తులు చేసుకోగాసమస్యల పరిష్కారానికే చర్యలు చేపట్టమన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు,మాట్లాడుతూ ఇదివరకు గత ప్రభుత్వ హయాంలో ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు కార్యాలయాలు చుట్టూ తిరిగేవారని జగనన్న ప్రభుత్వంలో ప్రజల వద్దకే వచ్చి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేతుల మీదుగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ శానాపతి అప్పారావు,వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, పంచాయతీరాజ్ జోనల్ ఇంచార్జ్ మెరపల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగన్నాథం, జేసీఎస్ మండల ఇంచార్జ్ బోజంకీ శ్రీను, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను, సోంపురం సర్పంచ్ మురిపిండి గంగరాజు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ, అరిగిపాలెం ఎంపిటిసి టీ.వీ రమణ, కె.ఆర్ పేట సర్పంచ్ బాలబాబు,జాకేరు మాజీ ఉప సర్పంచ్ బుద్ధ అప్పలనాయుడు, చిన గుడిపాల సర్పంచ్ రాము నాయుడు, సచివాలయ కన్వీనర్లు దుల్ల సన్యాసిరావు, తొండవరపు మల్లేశ్వరరావు, వైసిపి నాయకులు దుల్ల వెంకట్రావు,పాటూరు గంగు నాయుడు, పైడిబాబు, చింతల గోవిందా, పత్రి కాళీ, తొండవరపు అప్పలరాజు, కోటం శెట్టి గణపతి,గేదెల సత్య రావు,గొర్రెపోటు రమణ మాస్టర్, మిగతా మండలంలోని ముఖ్యమైన నాయకులు, ఎంపీటీసీలు సర్పంచులు సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే కోళ్ల ఆధ్వర్యంలో నిరసన

దుర్గాదేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల, నాయకులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలపై దాడులు పెచ్చుమీరుతున్నాయని, దాడులను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. శృంగవరపుకోట పట్టణంలోని దేవి జంక్షన్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, నాయకులు బుధవారం నిరసన చేపట్టి నినాదాలు చేశారు. ముందుగా దేవి గుడిలో అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ 2024లో ఎలాగో వైసీపీ ప్రభుత్వం రాదని అన్ని సర్వే రిపోర్టులు తెలపడంతో జగన్మోహన్ రెడ్డి దిగులుతో వైసీపీ పేటియం బ్యాచులతో సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టిస్తూ, మహిళలపై ఎదురుదాడులు చేయిస్తూ పైచాచిక ఆనందం పొందుతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. అంతేకాకుండా ఇలాంటి సైకో బుద్ధులు ఇంకో సంవత్సరం వరకు రాష్ట్ర ప్రజలకు ఎటువంటి కీడుచేయకుండా జగన్మోహన్ రెడ్డికి సత్ప్రవర్తనలతో కూడిన మంచి బుద్ధిని ప్రసాదించాలని దేవి అమ్మవారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో రోజు రోజుకి మహిళలపై జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయి కానీ తగ్గడం లేదన్నారు. తగ్గే చర్యలు కూడా చేతకాని వైసీపీ ప్రభుత్వం కానీ, సదరు రక్షణ వ్యవస్థలు కూడా చేపట్టకపోవడం జగన్మోహన్ రెడ్డి చేతకానీ నియంత పాలనకు అద్దం పడుతుందని ఆమె పేర్కొన్నారు. అసలు రాష్ట్రంలో దిశా చట్టం ఎక్కడ పనిచేసిందని ఆమె వైసీపీ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రతీ 8 గంటలకు ఒక మహిళపై అత్యాచారం, రాష్ట్రంలో రోజుకు 50 మంది మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో 70 శాతం పెరిగిన ఆడవాళ్లపై మిస్సింగ్ కేసులు, మైనర్ల బాలికల రేపు కేసుల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని ఆమె స్పష్టం చేశారు. వీటన్నింటికీ భాద్యులు ఎవరని ప్రశ్నించారు. అందుకే 2024లో రాష్ట్ర ప్రజలు భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తారని, మహిళలకు ప్రత్యేక చట్టం రూపొందిస్తున్న తెలుగుదేశం పార్టీని, అలాగే నారా చంద్రబాబు నాయుడుని మరలా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి అయితేనే రాష్ట్రం, ప్రజలు బాగుంటారని మహిళలందరూ కూడా ముక్తకంఠంతో కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గొర్లె కన్నతల్లి, దేవుపల్లి ప్రభ, గనివాడ లక్ష్మీ, మండల పార్టీ అధ్యక్షురాలు గన్ను బంగారమ్మ, వార్డు మెంబర్లు పెదగాడ లక్ష్మి, పొడుగు నాగమణి, మాజీ వార్డు మెంబర్ పొట్నూరు ధనలక్ష్మి, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, శృంగవరపుకోట నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), నియోజకవర్గ టి.ఎన్.ఎస్.ఎఫ్ ఉపాధ్యక్షులు గుమ్మడి గణేష్, నియోజకవర్గ దాసరి సాధికార సమితి కన్వీనర్ వసంత సత్యారావు, వార్డు మెంబర్ సరిపల్లి రామకృష్ణ, టీడీపీ నాయకులు మోపాడ చిన్నికృష్ణ, సరిసా అప్పారావు, రొంగలి రమణ, సిండికేట్ సుబ్బారావు, గనివాడ అప్పారావు, యువత పెదగాడ రాజు, శిలపరశెట్టి శేఖర్, గనివాడ బంగారు నాయుడు, బడిగంటి రవీంద్ర, సరిపల్లి సురేష్, గనివాడ పైడిరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలోని 34వ డివిజన్లో వైయస్సార్ నగర్, ప్రదీప్ నగర్ ప్రాంతాలలో 24 లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి శంకుస్థాపన చేశారు. వైయస్సార్ నగర్ లో 12 లక్షల రూపాయలతోనూ, ప్రదీప్ నగర్ లో 12 లక్షల రూపాయలతోనూ ఏర్పాటు చేయనున్న రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ శంకుస్థాపనల మాస మహోత్సవాలలో భాగంగా బుధవారం ప్రదీప్ నగర్ మరియు వైఎస్ఆర్ నగర్ లో అభివృద్ధి పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. అన్ని ప్రాంతాలలో గతంలో గుర్తించిన పలు సమస్యలను పరిష్కరించే దిశగా అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నారన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి స్వీయ పర్యవేక్షణలో అభివృద్ధి పనులు ప్రారంభమే కాకుండా అవి పూర్తిఅయ్యేవిధంగా కృషి జరుగుతుందన్నారు. ప్రజా సహకారంతో నగరం మరింత అభివృద్ధి చెందుతున్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే నగరంలో ప్రధాన కూడళ్లు అభివృద్ధి చేసి మిగిలిన ప్రాంతాలతో పోటీపడే విధంగా గుర్తింపు వచ్చిందని అన్నారు. చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు కూడా సహకరించి అందరికీ ఉపయోగకరంగా ఉండేవిధంగా వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, జోనల్ ఇన్చార్జిలు అప్పారావు, రెడ్డి గురుమూర్తి, స్థానిక వైసీపీ నాయకులు భోగాపురపు రవిచంద్ర, బాలి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

రచయత, పత్రికా సంపాదకులు శ్రీరమణ మృతి సాహితీలేకానికి తీరని లోటు

విశాలాంధ్ర-విజయనగరం: మిధునం కథా రచయత, సంపాదకులు, శ్రీరమణ మృతి, తెలుగు సాహితీ లోకానికి తీరనిలోటు, అని సహజ సంస్థ అధ్యక్షులు ఎన్కె బాబు, సంతాపం తెలియచేసారు, అనేక హాస్య రచనలు, కథలు వ్రాసి, తెలుగు సాహితీ లోకాన్ని సుసంపన్నం చేసిన రచయితగా అభివర్ణించారు, వారు వ్రాసిన సింహాచలం సంపంగమొగ్గలు, సత్య స్టాలిన్, శ్రీరమణ హాస్యం, మిధునం, మొదలగు రచనలు అతనిని చిరాయువుగా సాహితీ లోకంలో నిలుపుతాయి."పిడెలు నాయుడు గారు " అనే పుస్తకవిష్కరణ సభలో వారితో కలసినప్పటి అనుభవాలు ను గుర్తు చేసుకున్నారు. ద్వారం దుర్గా ప్రసాదరావు, చాగంటి తులసి, తమ సంతాపాన్ని తెలియచేసారు.

21న ఐటీడీఏ ఉద్యోగుల గ్రీవెన్స్

విశాలాంధ్ర-సీతంపేట: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రతీ నెల మూడో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు ఐటిడిఎ పీవో కల్పనకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈ నెల 21వ తేదీన ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. గ్రీవెన్స్ శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి 1:00 వరకు ఉంటుందని తెలిపారు. తమ సమస్యలపై అర్జీలు సమర్పించాలనుకొన్న ఐటిడిఎ పరిధి లోగల ఉద్యోగులు నిర్దేశించిన సమయంలో హాజరుకావాలని కోరారు.

కాల్వలిలా... సాగునీరు అందేదెలా?

విశాలాంధ్ర-వంగర: మడ్డువలస ప్రాజెక్టు నుండి కాల్వలు పూర్తిగా పూడుకుపోయాయి. కుడి, ఎడమ కాల్వల పూర్తిగా చెట్లు, తుప్పలు, డొంకలుతో నిండిపోయి ఉన్నాయి. ఈ పరిస్థితి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు కాని, ఎవ్వరూ పట్టించుకోవకపోవటంతో కాల్వలు ఆకారం కోల్పోయినట్లు దర్శన మిస్తున్నాయి. కాల్వల పరిస్థితి దారుణంగా ఉండటం వల్ల సాగు భూములకు మడ్డువలస ప్రాజెక్టు నుండి ఈ ఖరీఫ్ సాగుకునీరందించేందుకు రానున్న రోజుల్లో డ్యాం నుంచి విడచి పెట్టినపుడు సకాలంలో అయుకట్టు పొలాలకు నీరు పరిస్థితులు కనిపించటం లేదని ఈ కాల్వలను చూస్తే అనిపించకతప్పదు. డ్యాంలో ప్రధాన రెగ్యులేటర్ పనులు చేపట్టేందుకు ప్రాజెక్టు అధికారులు డ్యాంలో ఉన్నటువంటి నీటినంతటినీ బయటకు విడచి పెట్టిన విషయం విదితమే. గత వారం దినాలుగా ప్రాజెక్ట్ నుంచి నీటిని బయటకు పోకుండా రెగ్యులేటర్ లోని తలుపులను దించివేసి నిల్వచేస్తున్నారు. మరికొన్ని రోజుల్లో నీటిని కుడి, ఎడమ కాల్వల నుంచి నీరు విడచిపెట్టనున్నట్లు సంబంధిత అధికారులు తెలియజేస్తున్న విషయం తెలిసిందే. ఖరీఫ్ మొదలై రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకూ ఈ ప్రాజెక్టులో గల సెంటు భూమికైనా ఇంతవరకూ నీరందించని పరిస్థితి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ అయుకట్టు పంటపొలాలకు నీరందిస్తే విజయనగరం, శ్రీకాకళం జిల్లాలోని వంగర, రేగిడి, సంతకవిటి, జీ.సిగడాం పొందూరు, లావేరు ఈ ఆరు మండలాల్లో 3077ఎకరాలకు మడ్డువలస ప్రాజెక్టు నుంచి సాగు నీరు అందించాల్సి ఉంటుంది. ప్రాజెక్టులో నీరు ఇప్పుడిప్పుడే చేరుతుండటం వల్ల నీరు విడిచిపెట్టటం సకాలంలో జరుగుతుందా! అందటానికి ఆలస్యం కానుందా నన్నదా నన్నది ఇప్పుడే చెప్పలేక పోతున్నాం. ఎడమ కాల్వ కు మరికొద్దిరోజుల్లో నీరు అందించేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి.ఈ కాల్వ నుండి ఒక్క వంగర మండలం వరకే నీరు అందియి.ఈ కాల్వ నుండి ఒక్క వంగర మండలం వరకే నీరు అందించే వీలుంటుంది. అదే కుడి. ప్రధాన కాల్వ నుండి ఐదు మండలాల్లో గల సుమారుగా 29 వేల ఎకరాల సాగు భూములకు నీరందించటానికి కనీసం ప్రాజెక్టులో కనీసం 50 మీటర్ల వరకూ నీరు చేరితే తప్ప కాల్వ ద్వార నీరు అందే అవకాశం లేదు.ప్రస్తుత వర్షాలకు నారు మల్లు వరకూ రైతులకు ఇబ్బందులు లేక పోయినా,దమ్ములు పట్టే సమయానికి కాల్వల నుంచి నీరందిస్తే తప్ప ఉబాలు కావన్నది చెప్పక తప్పదు.

న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమల్లోకి తేవాలి

న్యాయవాది శ్రీనివాసరావుపై దాడికి ఖండన

విశాలాంధ్ర- శృంగవరపుకోట: తక్షణమే న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమల్లోకి తెచ్చి న్యాయవాదులపై దాడులు జరగకుండా నివారించాలని ఎస్.కోట బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. కృష్ణా జిల్లా అవనిగడ్డ కోర్టుకి చెందిన న్యాయవాది జి.శ్రీనివాసరావుపై ఇటీవల జరిగిన దాడి, హత్యాయత్నాన్ని ఖండిస్తూ ఎస్.కోట న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు అల్లు సత్యాజీ, కార్యదర్శి డబ్ల్యు.ఎన్. శర్మ మాట్లాడుతూ అవనిగడ్డ బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసరావుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటీవల రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, మన రాష్ట్రంలో కూడా న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గేదెల ప్రకాష్, బి.త్రిమూర్తులు, టీవీఆర్ మూర్తి, బి.సత్యనారాయణ, ఆర్.సత్యనారాయణ, బి.వెంకటరావు, ఎం.అనూరాధ, ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శిశువుల ప్రాణాలకు సంజీవినిగా సిక్ నినోటల్ కేర్ యూనిట్స్

సూపరింటెండెంట్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-సీతంపేట: స్థానిక ఏరియా ఆసుపత్రిలో జూన్ 24వ తేదీన పోన్నానుపేట గ్రామం, రామచంద్రపురం గ్రామపంచాయతీ, ఆమదాల వలస మండలానికి చెందిన గోండు మాధవి పురిటి నొప్పులతో స్థానిక ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా 32 వారాలకే నార్మల్ డెలివరీ ద్వారా శిశువు కు జన్మనివ్వడంతో జన్మించిన బిడ్డ 1.5 కిలోల తక్కువ బరువుతో అనారోగ్యంతో జన్మించడంతో సిక్ నీనోటల్ కేర్ యూనిట్ ద్వారా ఆసుపత్రి సూపరెంట్ బి. శ్రీనివాసరావు నేతృత్వంలో వైద్య సిబ్బంది అదినూతన వైద్య సేవలు అందించి 2.1 కిలోల బరువు బిడ్డ పెరిగి ఆరోగ్యవంతంగా ఉండటంతో సిబ్బంది బుధవారం తల్లి, బిడ్డలను డిశ్చార్జ్ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ వెంకటరావు, డాక్టర్ మనోజ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పలు పత్ర ద్రావణాలతో తెగుళ్ల నివారణ

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలం లో సోమలింగాపురం యూనిట్ గోపన్నవలస గ్రామంలోని గోపన్నవలస గ్రామ సంఘంలో రైతులకు చీపురుపల్లి డివిజన్ ఇన్ఛార్జ్ బూరాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు పత్ర ద్రావణాల తయారీ గూర్చి రైతులకు వివరించారు. ద్రావణం తయారీ విధానం. వేపఆకులు, గానుగ (కాము ఆకులు), సీతాఫలం ఆకులు, ఆముదాం ఆకులు, మునగ ఆకులు, వీషముష్టి ఆకులు, (ముసిడి)జిల్లేడు ఆకులు, ఒకొక్కరకం 2కేజీచొప్పున 5-6రోజులు ఊర బెట్టాలి.5-6రోజుల తర్వాత వడకట్టీ ఒక లీటర్ ద్రావణంను 10 లీటర్లు నీటిలో కలపి పిచకారీ చేయడం వలన అన్ని రకాల పంటలకు అన్ని దశల్లో (బలవర్ధకం)గాను పెరుగుదలకు, పురుగుల నివారణకు గాను, తెగుళ్లు నివారణకు ఉపయోగపడును. ఈ ద్రావణం వాడుట వలన ఖర్చు లేదు, భూమి సారవంతమగుతుంది. ఈ ద్రావణం వినియోగించి పండించిన పంటలను వినియోగించడం వల్ల ఎవరైనా ఆరోగ్యంగా ఉంటారు. రసాయన ఎరువులు, పురుగు మందులు, కలుపు నివారణలు వినియోగించడం వల్ల ఖర్చు పెరుగుతుందని,, నేల ఆరోగ్యం క్షీణిస్తుందని తెలిపారు. నీరు, గాలి కలుషితమవుతుందని, మానవాళి ఆరోగ్యం క్షీణించి మనుగడ కష్టతరమవుతుందని. కార్యక్రమములో చీపురుపల్లి ఇన్చార్జ్ బూరాడ శ్రీనివాసరావు, ఐసిఆర్పి కళావతి, రైతులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కావాలంటూ టీడీపీ ఆత్మగౌరవ ర్యాలీ



విశాలాంధ్ర-గజపతినగరం: మహిళలపై జరుగు తున్న దాడులు హింసలకు సంబంధించి టీడీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కే ఏ నాయుడు సూచనల మేర నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి ఆధ్వర్యంలో బుధవారం సాయం త్రం పలు ఆలయాల్లో పూజలు నిర్వహించి మహిళల ఆత్మగౌరవ ర్యాలీ టిడిపి కార్యాలయం నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారం చేసి పలు వీధుల్లో నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా విభాగం అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి గజపతి నగరం మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మీ నాయుడు రాష్ట్ర తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి రొంగ లి రమణమ్మ పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు మైతిలి ప్రియాంక మాజీ ఎంపీపీ దేవుడమ్మ రైతు రాష్ట్ర కార్యదర్శి లెంక బంగారనాయుడు బోండ పల్లి మహిళా అధ్యక్షురాలు ముంజేటి పార్వతి మాజీ ఎంపీటీసీ లోగిస కాంతమ్మ రమాదేవి పార్టీలో ఉన్న వివిధ హోదాల్లో గల మహిళలు పాల్గొన్నారు..

కృష్ణ మాష్టారు కుటుంబానికి పలువురు సంతాపం

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలం ఏగిరెడ్డి కృష్ణ మాష్టారుకి సంతాపం తెలియజేయదానికి పిఆర్టియూ మాజీ ఎంఎల్సి గాదె శ్రీనివాసనాయుడు , మత్స అప్పారావు తో 20 మంది పి అర్ టి యు సభ్యులు నెమలాం హెచ్ ఎం గుల్లిపల్ల శ్రీనువాసురావు , ఉద్దవోలు హెచ్ ఎం సంఘమేశ్వర రావు, చింత తిరుపతి, గర్భాపు శాంతకుమార్ మాష్టార్లు ఉద్దవోలు గ్రామం వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని బరోసా ఇవ్వడం జరిగింది.

32 కేజీల గంజాయి పట్టివేత : ఇద్దరి అరెస్ట్

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం (బెలగాం) రైల్వే స్టేషన్ ప్రాంతంలో 32 కేజీల గంజాయితో ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా పార్వతీపురం రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై ఆర్పీఎఫ్ ఎస్ఐ లెంక రమణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం బెలగాం రైల్వే స్టేషన్ మూడో నెంబర్ ప్లాట్ ఫామ్ పై అనుమానాస్పదంగా తిరుగాడుతున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన కొండగొర్రి సోమనాథ్, పీడిక రవీంద్రలను ఆర్పిఎఫ్, జిఆర్పి పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించగా వారి వద్ద 32 కేజీల గంజాయి పట్టుబడడంతో స్వాధీనం చేసుకున్నారు. వారు పార్వతీపురం నుండి మహారాష్ట్ర రాష్ట్రం నాసిక్ కు రవాణా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైందని వారిపై కేసు నమోదు చేసి విజయనగరం స్టేషన్ తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో జిఆర్పి, ఆర్పిఎఫ్ పోలీసులు హెడ్ కానిస్టేబుల్ రత్నాకర్, కానిస్టేబుల్ సీతం నాయుడు, ఎస్ఎన్ రావు పాల్గొన్నారు.

మామిడి మొక్కలు పరిశీలించిన ఏపీవో



విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని దావాల పేట గ్రామంలో మామిడి మొక్కలను ఉపాధి హామీ పథకం ఏపీఓ సిహెచ్ రామారావు బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో భాగంగా మామిడి మొక్కల పెంపకం చాలా మంచిదని 70 ఎకరాల్లో 31 మొక్కలను నాటి వాటి విస్తీర్ణం బాగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఫినాయిల్ తాగిన వ్యక్తికి అస్వస్థత

విశాలాంధ్ర-బెలగాం : మద్యం మత్తులో మంచినీరుకు బదులు ఫినాయిల్ తాగి వ్యక్తి అస్వస్థతకు గురైన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొమరాడ మండలం అర్తాం గ్రామానికి చెందిన రాగోలు రమేష్ వ్యవసాయ కూలి. తాగుడు అలవాటు ఉంది. ఈక్రమంలో మంగళవారం మద్యం సేవించి ఇంటిలోని బాత్ రూం కి వెళ్ళగా అతని కుమార్తె బాటిల్ తో ఫినాయిల్ ఇచ్చి బాత్ రూం శుభ్రం చేయమనగా మద్యం మత్తులో ఉన్న రమేష్ మంచినీళ్లనుకొని తాగడంతో అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన అతని భార్య వెంటనే 108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

మిగిలిన అర్హుల్ని గుర్తించేందుకే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-కురుపాం: జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులై ఉండి సంక్షేమ పథకాలకు మిగిలి ఉన్న వారి సమస్యలు పరిష్కారం అవుతున్నాయని డిపిఓ బి.సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలో ఊసకొండ పంచాయతీలో పొడ్డిశ సచివాలయం వద్ద జరిగినటువంటి జగనన్న సురక్ష కార్యక్రమ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయను హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి ఇంకా మిగిలి ఉన్నటువంటి వారు జగనన్న సురక్ష కార్యక్రమంలో అప్లికేషన్ పెట్టుకుంటే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని కావున లబ్దిదారు లందరూ ఈ అవకాశాన్ని సద్వినం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వివి శివ రామప్ప, ఉప తహిసిల్దార్ నాగేశ్వరరావు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో నిర్వహించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను పార్వతీపురం ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలతో గిరిజనులను గౌర విస్తూ గిరిజన నాయకులను గిరిజన పెద్దలను సంప్రదిం పులుచేసి జిల్లా కేంద్రంలో నిర్వహించాలని వేదికపై గిరిజన నాయకుల అవకాశాన్ని మాట్లాడానికి అవకాశాలు ఇవ్వాలనినిర్వహించాని గిరిజన సంఘాల నాయకులు పల్ల సురేష్, దుక్క సీతారాం, ఆరిక చంద్రశేఖర్, మంచాల పారమ్మ, కోలక గౌరమ్మ తదితరులు కోరారు. రాజకీయాలకి అతీయుతంగా ఆదివాసీ గిరిజనులతో సాంస్కృతిక సాంప్రదాయకంగా ఉత్సవాలు ఘనంగా పార్వతీపురం కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించాని వారు కోరారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శంబంగి



విశాలాంధ్ర-బొబ్బిలి : రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి గారు అనేక సంస్కరణలు తీసుకువచ్చి రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కారాడ గ్రామంలో రూ. 21లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అవసరమయ్యే విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మి, వేణుగోపాలనాయుడు, జడ్పిటిసి సంకీ శాంత కుమారి,వైస్ ఎంపీపీ డోకల జ్యోతి, సర్పంచ్ ప్రతినిధి సంజీవ నాయుడు,పిఎసిఎస్ అధ్యక్షులు చెలికాని రాజగోపాల్,ఉప సర్పంచ్ తెర్లీ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆత్మగౌరవ ర్యాలీ



విశాలాంధ్ర-విజయనగరం : రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, హింస, అత్యాచారాలకు నిరసన తెలుపుతూ బుధవారం సాయంత్రం మహిళలు పైడితల్లి అమ్మవారి కోవెలలో పూజలు నిర్వహించి, అనంతరం అమ్మవారి కోవెల నుండి గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి కోవెల వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. మహిళలకు రక్షణ కరువైందని, మహిళలపై దాడులు, హింసకు పాల్పడినవారిపై వైకాపా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, అక్క చెల్లెమ్మలు అని మహిళలను జగన్ రెడ్డి మోసం చేసాడని మహిళలు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ, వార్డు స్థాయిలో ఉన్న తెలుగు మహిళలు పాల్గొన్నారు.

ప్రయోగశాల పరికరాలు సరఫరాకు టెండర్లు ఆహ్వానం

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రయోగశాల పరికరాలు, రాపిడ్ టెస్టు కిట్స్, ఇతర పరికరాలు సరఫరా చేయుటకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు 42 రకాల ప్రయోగ శాల పరికరాలు ,రాపిడ్ టెస్టు కిట్స్, ఇతర పరికరాలు అవసరమని ఆయన చెప్పారు. ఆయా పరికరాలను టెండరు ప్రక్రియ ద్వారా సమకూర్చడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. టెండరు దరఖాస్తులను ఈనెల 20నుండి ఆగస్టు 3వరకు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. టెండర్ దరఖాస్తులను ఆగస్టు 3వ తేదీ వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఉదయం 11గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని ఆయన చెప్పారు. వివరాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

చదువే లక్ష్యం కావాలి



విశాలాంధ్ర-బెలగాం : విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ పిలుపు నిచ్చారు. ఈమేరకు పార్వతీపురంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల కళాశాల వసతి గృహంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో డా. కృష్ణాజీ మాట్లాడుతూ పేద విద్యార్థులుగా బ్రతుకులు మార్చుకోవాలంటే చదువు ఒక్కటే పరిష్కారమని తెలిపారు. చక్కగా చదువుకోవడం ద్వారా ఉపాధితో పాటు మంచి పౌరులుగా తయారౌతారన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎం. రత్న కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలని సూచించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ దశలో చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సభ్యులు గంగాధర రావు, సంతోష్, చంద్రమౌళి ప్రసంగించారు.

ప్రకృతి సేద్యం ఆరోగ్యకరం

విశాలాంధ్ర-వంగర: ప్రకృతి సేద్యంతో పండిన పంటలు ఎంతో ఆరోగ్య కరమైనవిగా మండల వ్యవసాయాధికారి టి.కన్న బాబు,ఈ వ్యవసాయం చేస్తున్న రైతు (రిటైర్డు ఉపాధ్యాయుడు) పెంకి గౌరీశ్వరరావు తెలిపారు. ఎరువులు,రసాయన మందులు వాడటంవల్ల ఎన్నో అనర్థాలు గా వివరించారు. ప్రకృతి ఔషధగుణాలు కలిగిన వాటితో పండించిన పంటలు వల్ల మనిషికి ఎంతో ఆరోగ్యంగా వారు వివరించారు. బుధవారం నాడు వంగరమండలం కె.కొత్తవలస గ్రామపరిధిలో ప్రకృతిసేద్యంరైతు పెంకి గౌరీశ్వరరావుకు చెందిన దేశవాళీ వరి నారుమడి కోసం తయారు చేసిన 200లీటర్ల ద్రవ జీవామృతం పరిశీలించి తయారీ విధానం ను గౌరీశ్వర రావును ఏవోకన్న బాబుఅడిగితెలుసుకున్నారు. ప్రకృతిసేద్యం వలన పంటభూమి సారవంతమవుతుందని, రైతుకు పెట్టుబడులు కూడా తగ్గుతాయన్నారు.రైతులు మోతాదుకు మించి రసాయన ఎరువులు పురుగుల మందులు వాడటం వలన పెట్టుబడి పెరిగి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతులకు తీవ్రనష్టం వాటిల్లుతుందని కన్న బాబు అన్నారు.ప్రకృతి వ్యవసాయం చేస్తున్న గౌరీశ్వరరావు మాష్టారును ఆదర్శంగా తీసుకుని రైతులు తొలుత కొద్దివిస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలకు ఉపక్రమించాలని తద్వారా వచ్చిన ఫలితాలు తెలుస్తాయన్నారు. తరువాత ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగువిస్తీర్ణం పెంచుకునిలాభాలు పొందవచ్చని సూచించారు. వ్యవసాయాధికారి తోపాటు కొప్పర వి.ఎ.ఎ. శివ, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, రైతులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలి

ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు

విశాలాంధ్ర-దత్తిరాజేరు: ప్రజలకు అందించే ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ముందుగా ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతలో నిర్వహించిన సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అధికారులతో నిర్వహించిన రివ్యూ లో ఎంపీపీ ఆదేశించారు. దీనికి వ్యవసాయాధికారి అనురాధ వ్యవసాయ శాఖ పరమైన అంశాలపై వివరించడం జరిగింది. మండలంలో ఇప్పటివరకు ఎనిమిది రైతు భరోసా కేంద్రాలుమాత్రమే భవనాలు అందుబాటులో ఉన్నాయని, ఇంగిలాపల్లి, పెదమానాపురం, వంగర, పాచిలవలస గ్రామాలలో భవనాలు పూర్తి చేసినప్పటికీ ప్రారంభం కాలేదని తెలిపారు. గడసాంలో రైతు భరోసా కేంద్రం ఉన్నప్పటికీ, పోరలరైతు భరోసా కేంద్రం కు వెళ్లి, విత్తనాలు ఎరువులు తీసుకుంటున్నారు, రైతులు వెళ్లడం చాలా సమస్యగా ఉందని గడసాం, ఎం లింగాలవలస, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు ఏవో ఏవో దృష్టికి తీసుకెళ్లగా సిబ్బంది కొరత వలన కొంత సమస్యగా ఉందని ఆమె వివరణ ఇచ్చారు. దత్తిరాజేరు, కే కొత్తవలస వైద్యాధికారులు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. మండలం గ్రామంలో తొలి డెంగ్యూ కేసు నమోదు అయిందని, గ్రామాల్లో అప్రమత్తం చేస్తున్నామని తెలియజేశారు. అన్ని గ్రామాలలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని పలువురు సభ్యులు తెలిపారు. రెవెన్యూ పరమైన సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా ప్రజా ప్రతినిధులు తన దృష్టికి తీసుకువస్తే సకాలంలో పరిష్కరిస్తానని తాసిల్దార్ గురుమూర్తి తెలిపారు. మండలంలోని 36 గ్రామపంచాయతీల పరిధిలో 194 గ్రూపులకు 7 కోట్లు రుణాలు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడం జరిగిందని అన్నారు.

రైతుల సేవకే రైతు భరోసా కేంద్రం

ఎస్.కోట ఎమ్మెల్యే కడిబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్రంలో రైతులకు అవసరమైన సేవలను అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని రంగారవుకోట ఎమ్మెల్యే కడబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని సోంపురం సచివాలయం పరిధిలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మూకల కస్తూరి,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు,జెడ్పీటీసీ సేనాపతి అప్పారావు, వైస్ ఎంపీపీ ఆడపా ఈశ్వరరావు,పంచాయతీరాజ్ జోనల్ ఇంచార్జ్ మేరపు సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగన్నాథం, జె సి ఎస్ మండల ఇంచార్జ్ బోజంకి శ్రీను, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను, సర్పంచ్ గంగరాజు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సిరిపోగ్గి వెంకటరావు,ఎంపీటీసీలు ఆకుల సత్యనారాయణ, టీవీ రమణ, చిన గుడిపాల సర్పంచ్ భోజంక రామానాయుడు, కె ఆర్ పేట సర్పంచ్ బాలబాబు, నాయకులు అల బోని పైడిరాజు, బుద్ద అప్పలనాయుడు, మండలంలో గల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా పరికరాలు అందించిన

దొగ్గ మల్లమ్మ ట్రస్ట్ సభ్యులు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కదకొండ చినదుంగాడ గిరిజన గ్రామాలకు చెందిన,23మంది విద్యార్థులకు సేవా దృక్పథంతో అనకాపల్లి జిల్లాకే కోటపాడు మండలం,ఏ కోడూరు గ్రామానికి చెందిన దొగ్గ రామారావు మరియు వారి కుటుంబ సభ్యులుచేత నడుపబడుతున్న దొగ్గ మల్లమ్మ సర్వీసెస్ %ఒ% చారిటబుల్ ట్రస్ట్ నుండి విద్యార్థులకునోట్ బుక్స్,పెన్సిల్లు,పలకలు వంటి విద్యా పరికరాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యా పరికరాలను పంపిణీ చేయడంఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-బలిజిపేట : మండలంలోని టిడిపి బూతు ఇంచార్జిలకు, యూనిట్ ఇంచార్జిలకు, క్లస్టర్ ఇంచార్జిలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బొబ్బిలిచిరంజీవులు,మండల పార్టీ అధ్యక్షుడు పెంకి వేణుగోపాలు ఆధ్వర్యంలో బుధవారం నారు మండల టిడిపి కార్యాలయంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఓటర్ల వెరిఫికేషన్, మ్యాపింగ్ తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు శంకరరావు, రాంబాబు, గొల్ల బాబ్జి, అప్పారావు, రామ్మోహనరావు, గొట్టాపు వెంకటనాయుడు, బోను దేవీచంద్రమౌళి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన పాఠశాల ప్రహరీ

విశాలాంధ్ర-పాందూరు: ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొంచాడ పంచాయితీ లొట్ట పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ కూలింది. నేటికే పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడం కారణంగా వర్షపు నీరు గోడలోకి చేరుకుని కూలిపోయింది. ఎప్పటికీ ఏం జరుగుతుందో అన్న భయం విద్యార్థులకు వెంటాడుతుంది. ఇప్పుడు చుదురు మధురు వర్షాల వల్ల మంగళవారం అర్ధరాత్రి సమయంలో ప్రహరీగోడ కూలింది. పాఠశాల నిర్వహిస్తున్న సమయంలో కూలితే ఏమి ప్రమాదం జరిగేదోనని విద్యార్థుల తల్లిదండ్రు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ : 8,600 మంది అభ్యర్థులు వచ్చే అవకాశం

పోలీసు శిక్షణ కళాశాల మైదానంలో ఏర్పాట్లు

కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి

రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని జులై 20 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు అగ్నిపథ్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహణకు జిల్లా యంత్రాంగం, ఆర్మీ అధికారులతో కలసి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ వెల్లడించారు. శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు సుమారు 8,600 మంది అభ్యర్థులు పద్నాలుగు రోజుల పాటు నగరంలోని పోలీసు శిక్షణ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ఈ ర్యాలీకి హాజరు కానున్నారని చెప్పారు. ఇప్పటికే రాతపరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు పరుగుపందెం, లాంగ్ జంప్, ఇతర శారీరక ధారుఢ్య పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆర్మీ అధికారులు తుది ఎంపికలు చేస్తారని పేర్కొన్నారు. రిక్రూట్‌మెంట్ ర్యాలీ తొలిరోజున 970 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని జిల్లా కలెక్టర్ చెప్పారు. నగరంలోని పోలీసు శిక్షణ కళాశాల మైదానంలో రిక్రూట్‌మెంట్ ర్యాలీకి చేసిన ఏర్పాట్లను బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్మీ రిక్రూటింగ్ అధికారి జి.ఎస్.రణ్‌ధావా, వినయ్ కుమార్‌లతో కలసి పరిశీలించారు. పరుగుపందెం నిర్వహణకు మైదానంలో చేసిన ఏర్పాట్లు, బారికేడ్ల ఏర్పాటు, విద్యుద్దీపాల ఏర్పాట్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాల ఏర్పాటు, ఎంపికల సందర్భంగా అస్వస్థతకు గురైన అభ్యర్థులకు అత్యవసర వైద్య సహాయం, బస్టాండు, రైల్వే స్టేషన్ నుంచి అభ్యర్థులకు రవాణా ఏర్పాట్లు, వర్షాలు కురిసినట్లయితే పరుగుపందెం నిర్వహణకు ప్రత్యామ్నాయ ప్రదేశాల గుర్తింపు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులకు రిక్రూట్‌మెంట్ జరిగే ప్రదేశానికి చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. వేదిక వద్దకు చేరుకున్న వెంటనే అభ్యర్థుల ప్రవేశ పత్రాలను పరిశీలన చేసిన అనంతరం లోపలికి అనుమతిస్తారని,అభ్యర్థులకు 1.6 కిలోమీటర్ల పరుగుపందెం నిర్వహిస్తారని తెలిపారు. ఆర్మీ ప్రమాణాల ప్రకారం ఈ పరుగుపందెంలో ఎంపికైన వారికి లాంగ్ జంప్, మరికొన్ని శరీర ధారుఢ్య పరీక్షలు, ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. అనంతరం విద్యార్హతల ధృవపత్రాల పరిశీలన వుంటుందన్నారు. రాత్రింబవళ్లు ఇక్కడ రిక్రూట్‌మెంట్ జరుగుతున్నందున నిరంతరాయ విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేశామన్నారు. వర్షం కురిసినా రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహణకు ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. వైద్య సహాయం అందించేందుకు రెండు అంబులెన్సులు, ఇద్దరు వైద్యులు, సహాయక సిబ్బందిని సిద్ధంగా వుంచుతున్నట్లు చెప్పారు. ఆర్మీ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులకు అల్పాహారం, భోజన వసతులు కూడా సమకూరుస్తున్నామని చెప్పారు. ఈ ప్రాంత అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్మీకి అధిక సంఖ్యలో ఎంపికవుతారని ఆశిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ ఆర్. శ్రీరాములు నాయుడు, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణచక్రవర్తి, సెట్విజ్ సి.ఇ.ఓ. రాంగోపాల్, రోడ్లు భవనాల శాఖ ఇ.ఇ. వెంకటరమణ, డి.ఇ. శ్రీనివాస్, ఇ.పి.డి.సి.ఎల్. అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ వైయస్సార్ పొలంబడి సమగ్ర సస్యరక్షణ

విశాలాంధ్ర-పాచిపెంట: పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యల ద్వారా పురుగుల తెగుళ్ళని అరికట్టవచ్చని పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా మిత్ర పురుగులను సంరక్షించుకుంటూ ఖర్చును తగ్గించుకొని దిగుబడిని పెంచేటందుకు సమగ్ర సస్యరక్షణ చర్యలు ఎంతగానో దోహదం చేస్తాయని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు అమ్మ వలస గ్రామంలో డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమంలో మాట్లాడుతూ జీవన ఎరువుల వినియోగం కాండంపై పురుగుమందు పూత జిగురు పల్లాలు ఏర్పాటు పక్షిస్థావరాలు ఏర్పాటు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయడం అంతర పంటలు వేయడం ఎర్ర పంటలు కంచె పంటలు ఆచ్ఛాదన తో కలుపు నివారణ అవంతి చర్యలని సమగ్ర సస్యరక్షణ చర్యలని వీటి ద్వారా పర్యావరణానికి హాని లేకుండా తక్కువ ఖర్చుతో దీనివలన అదుపులో ఉంచవచ్చని తెలిపారు 14 వారాలపాటు గ్రామంలో పొలంబడి కార్యక్రమం జరుగుతుందని పత్తి పంటకు కావలసిన సమగ్ర సమాచారం ఈ 14 వారాలలో రైతులకు అందించబడుతుందని ఆటపాటల ద్వారా నిర్వహించబడే పొలంబడి కార్యక్రమాన్ని పొలంబడి రైతులు మాత్రమే కాకుండా గ్రామస్థులు అంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కొసలు తుంచి వరి నాట్లు వేయాలి: రైతులు కొసలు తుంచి వరి నాట్లు వేసుకోవడం ద్వారా మొక్కల సాంద్రతను సమపరిగణ ఉంచడమే కాకుండా కాండం తొలుచు పురుగును గుడ్డు దశలోనే నివారించుకోవచ్చు అని కాండం తొలచు పురుగు వరి నారుమడిలో ఆకు చివర్ల లో గుడ్డు పెడుతుందని తెలిపారు పాంచాలి గ్రామంలో రైతు కర్రి సత్యం పొలంలో వరి నారు కొసలు తుంచి వరుసలలో నాట్లు వేయించారు దీనివలన కాండం తొలుచు పురుగు నివారించబడమే కాకుండా గాలి ధారాళంగా ప్రవహించడం వలన దీనివలన ఉధృతి తగ్గుతుందని కాబట్టి రైతులు తప్పనిసరిగా వరుసలలో నాటుకోవాలని తెలిపారు. పొటాష్ శాలిబలైజింగ్ బ్యాక్టీరియా తయారీ: 200 కేజీల పశువుల గెత్తము లో ఒక లీటరు నీటిలో కరిగే పొటాష్ బ్యాక్టీరియాను కలిపి పొలంలో చల్లుకోవడం వలన పంటకు అతి తక్కువ ఖర్చుతో పోటాష్ అందించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు మోహనకృష్ణ మరియు శ్రీను మరియు రైతులు పాల్గొన్నారు.

ఏగోటివలస గ్రామంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై శిక్షణ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని ఏగోటివలస గ్రామంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై శిక్షణ ఈ కార్యక్రమంను బుధవారం నిర్వహించారు.డి ఆర్ సి ఏడీఏ శారద మాట్లాడుతూ విత్తనాలుకల్తీ పొలంలో సరైన విత్తన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. విత్తనాలు విత్తే సమయంలో విత్తనశుద్ధికోసం సుడోమోనస్ 10గ్రాములను ఒక కేజీ విత్తనానికి కలిపి చేయడం వలన తొలి దశలో ఆశించే తెగులు మరియు పురుగుల భారిన పడకుండా ఉంటుందన్నారు. నాట్లు వేసే సమయంలో 2-3 మొనలు ఒక కుదుళ్లు చొప్పున ఒక చ"మీ" కి 33 కుదుళ్లు వచ్చే విధంగా నాటుకోవడం వలన మొక్కలకు గాలి వెలుతురు బాగా తగిలి అధిక దిగుబడికి దోహదం చేస్తుందన్నారు. కలుపు యాజమాన్యంలో భాగంగా నాటిన 2-3 రోజులలో అయితే బ్యూటాక్లోర్, ప్రిటిలాక్లోర్ లేదా 15-20 రోజులలో అయితే సాఫీ కలుపు మందు వేసుకోవాలన్నారు. అదేవిధంగా ఒకసారి కలుపును చేతితో తీయడంవల్ల వేరు అభివృద్ధి చెంది పిలకలు ఎక్కువగా వృద్ధి చెందుటకు ఉపయోగపడుతుందని తెలియచేశారు. విత్తనోత్పత్తి పథకంలో పండించే వరి పంటకు సాధారణ వరి పంటకు కనీసం 3 మీటర్ల దూరం ఉండేలా చూసుకోవాలని ,లేదా వీటి మధ్య రక్షక %ఒ% ఆకర్షక పంటలైన కంది, బీర, బంతి వేసుకోవాలన్నారు. ఇలా చేయడం వలన పంటలలో పుప్పొడి ఒక పొలంనుండి ఇంకో పొలంకి వెళ్లకుండా చూసుకుంటుందన్నారు. ఎరువుల యాజమాన్యంలో భాగంగా మొదటి దఫాగా యూరియా, డిఏపి, పొటాష్, రెండో దఫాగ యూరియా మూడవ దఫాగ పొటాష్, యూరియా వేసుకోవాలని తెలియచేశారు. మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ మాట్లాడుతూ ఎస్ వి పి పథకం కింద ఫౌండేషన్ విత్తనం ఇవ్వడం జరిగిందని, వీటిని మూడు కాలాల వరకు విత్తనం కొరకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. అదే విధంగా వరి నాట్లు వేసే సమయంలో ప్రతి 2 మీటర్లకు 20 "సె"మీ" చొప్పున కాలిబాటలు తీసుకోవాలని తెలియచేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధాకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎస్ వి పి రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారీకి పార్టీలు సహకరించాలి : కలెక్టర్ నాగలక్ష్మి

ఈ నెల 21 నుంచి ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-విజయనగరం : ఖచ్చితమైన వివరాలతో స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీలు తమవంతు సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఈ నెల 21 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందని చెప్పారు. నెలరోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు ప్రతీ ఇంటికీ వెళ్లి, ఓటర్ల వివరాలను తనిఖీ చేస్తారని చెప్పారు. ఓటర్ల వివరాలు, లేని ఓటర్ల పేర్లు తొలగించడంతోపాటు, అడ్రస్, డోర్ నెంబరు తదితర వివరాలను కూడా ఓటర్ల జాబితాలో సరిచేస్తారని చెప్పారు. ఈ ప్రక్రియ ఖచ్చితంగా, సంపూర్ణంగా తయారు చేసేందుకు పార్టీల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. దీనికోసం రాజకీయ పార్టీలు తమ బూత్ ఏజెంట్ల జాబితాలను ముందే తమకు అందజేయాలని కోరారు. బిఎల్ఓతోపాటు, పార్టీల ఏజెంట్లు కూడా ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించడం ద్వారా సమగ్ర జాబితాలు తయారవుతాయని అన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఓటుహక్కు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. దీనిలో భాగం గా కళాశాలల్లో కొత్త ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. వలస కార్మికులు, ట్రాన్స్ జెండర్లు, ఇళ్లులేని, స్థిర నివాసం లేని వారి వివరాలను కూడా సేకరించి ఓటుహక్కు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. డూప్లికేట్ ఓట్లను తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపడ తామని, వారు ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటుహక్కు కల్పించి, రెండోదాన్ని తొలగిస్తామని కలెక్టర్ చెప్పారు. వైకాపా నాయకులు రొంగలి పోతన్న, బిజెపి నాయకులు టి.హరనాథ్, ఇమంది సుధీర్, టిడిపి నాయకులు బివిపి రాజు, కాంగ్రెస్ నాయకులు సరగడ రమేష్, సుంకరి సతీష్, ఆమ్ ఆద్మీ నాయకులు కోటేశ్వరావు, బిఎస్‌పి నాయకులు సోములు పలు సూచనలు చేశారు. తమవంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో జెసి కె.మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఇఆర్ఓలు, ఎలక్షన్ సెల్ అధికారులు, ఎన్నికల డిటీలు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన పోలీసులు

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం పట్టణం కంటోన్మెంటు మున్సిపల్ హైస్కూల్లో 2023 విద్యా సంవత్సరంలో నిర్వహించిన 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను విజయనగరం 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు అభినందించారు. మున్సిపల్ హైస్కూలులో 10వ తరగతి చదివిన విద్యార్థులు (1) బి. లోకేష్ (587 మార్కులు) (2) టి.ప్రణవ్ (582 మార్కులు) (3) ఆర్. విష్ణు ప్రియ (565 మార్కులు) సాధించారు. అంతేకాకుండా, వీరిలో ఇద్దరు విద్యార్థులు నూజివీడు ట్రిపుల్ ఐటిలో సీటు సాధించటంతో, ముగ్గురు విద్యార్థులను విజయనగరం 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు ఘనంగా సత్కరించి, అభినందించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ బి. వెంకటరావు మాట్లాడుతూ - ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ 10వ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబర్చి, అత్యధిక మార్కులు సాధించి, నూజివీడు ట్రిపుల్ ఐటిలో సీటు సంపాదించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఇదే విధంగా చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఉన్నత శిఖరాలు చేరుకొని, తల్లిదండ్రుల ఆశలను నిజం చేయాలని, బాధ్యత కలిగిన వ్యక్తిగా సమాజంలో నడుచుకోవాలని ఆకాంక్షించారు. విజయనగరం 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు ఈ కార్యక్రమంలో మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.కాంచన, 1వ పట్టణ ఎస్ఐ భాస్కరరావుమరియు ఇతర ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

పలు నేరాలపై జిల్లా వ్యాప్తంగా కేసులు నమోదు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపీఎస్ ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది జు 18న మద్యం, ఇసుక, గంజాయి, పశువుల అక్రమ రవాణా, కోడి పందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వ హించారు. ఇందులో భాగంగా పోలీసులు, సెబ్ అధికారులు తనిఖీల్లో భాగంగా దాడులు నిర్వహించి, ఒక కేసు నమోదు చేసి, ఒకరిని అరెస్టు చేసి, 5.04 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ మద్యం స్వాధీనం చేసుకున్నారు. బాడంగి పీఎస్ పరిధిలో ఇసుక అక్రమంగా డంప్ చేసిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, 27 టన్నుల ఇసుక స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు బాడంగి పీఎస్ పరిధిలో పేకాట ఆడుతున్న 9మందిని అదుపులోకి తీసుకొని, రూ.1,310/- నగదు స్వాధీనం చేసుకున్నారు.బాడంగి పీఎస్ పరిధిలో %ఆజా% రైస్ అక్రమంగా తరలిస్తున్న ఒకరిని అరెస్టు చేసి, గూడ్స్ వెహికల్, 23,800 కిలోల %ఆజా% రైస్ స్వాధీనం చేసుకున్నారు.ఐహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై 35 కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 35 కేసులు నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టి ప్రజలు, వాహనదారులకు రహదారి భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు ఈ చలానాలను విధించారు. ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లాలో డ్రైవ్ చేపట్టి, దిశ యాప్ ను డౌన్లోడ్ చేయడంపై జిల్లాలో ఇప్పటి వరకు 7,96,812మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 4,68,241మంది తో రిజిస్ట్రేషన్ చేయించారు. మొబైల్స్ పోగొట్టుకున్న బాధితులు సైబరు సెల్ పోలీసుల సహకారంతో రికవరీ చేసిన 110 మొబైల్స్ ను జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం. దీపిక, ఐపీఎస్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు.

మహిళా సంఘాలకు తక్కువ వడ్డీకే రుణాలు

డిసిసిబి మేనేజర్ సంధ్యారాణి

విశాలాంధ్ర-ఆమదాలవలస : మహిళ స్వయం శక్తి సంఘాలకు మూడు లక్షల లోపు రుణాలకు కేవలం 7 శాతం వడ్డీతోను, ఐదు లక్షల లోపు రుణాలపై 8 శాతం వడ్డీతోను, ఐదు లక్షల నుండి పైన రుణాలపై 9 శాతం తక్కువ వడ్డీకే రుణాలను మంజూరు చేస్తున్నట్లు ఆమదాలవలస డి.సి.సి.బి. బ్యాంకు మేనేజర్ సంధ్యారాణి తెలిపారు. బుధవారం స్థానిక మండల మహిళా సమాఖ్యలో తమ్మినేని భారతమ్మ ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సిబ్బందికి జరిగిన శిక్షణ, సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అర్హత ఉన్న ఏ మహిళకు కూడా తమ ఆర్థిక అభివృద్ధిని అడ్డుకోకుండా, వ్యక్తిగతంగాను యూనిట్ నెలకొల్పుకున్నా వారికి కూడా తక్షణమే రుణాలు మంజూరు అయ్యేటట్టు చూస్తామన్నారు.కార్యక్రమంలో స్థానిక ఏ.పి.ఎం. కూర్మారావు తో పాటు, క్లస్టర్ కోఆర్డినేటర్లు ,మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి ,డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ పాల్గొన్నారు.

వీసీబీ అభివృద్ధికి మంచి ఖాతాదారును పరిచయం చేయండి

విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కందాపు ప్రసాదరావు



విశాలాంధ్ర-బొబ్బిలి : విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ ఉమ్మడి ప్రయోజనాలతో పాటు సభ్యుల మధ్య పరస్పర సహకార సిద్ధాంతాలతో సభ్యులను వారి కుటుంబ సభ్యుల అభివృద్ధికి విశేష సేవలందిస్తున్న విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని ఖాతాదారులు బ్యాంకుకు మంచి ఖాతాదారులను పరిచయం చేసి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కందాపు ప్రసాదరావు పిలుపునిచ్చారు. మంగళవారం బొబ్బిలి విశాఖ కోపరేటివ్ బ్యాంకు బ్రాంచ్ లో బ్యాంకు షేర్ క్యాపిటల్ ఉన్న సభ్యులు పిల్లలకు పదవ తరగతి, ఇంటర్మీడియెట్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కార్ అవార్డులు పంపిణీ కార్యక్రమాన్ని బ్యాంకు మేనేజర్ పి సురేష్ కుమార్ పట్నాయక్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ బ్యాంకు డైరెక్టర్ కందపు ప్రసాదరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతిభ సాధించిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులను పంపిణీ చేశారు. విశాఖ కోపరేటివ్ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు సంస్థ సభ్యుల ఉమ్మడి ప్రయోజనాలతో పాటు వ్యక్తిగతంగాను ప్రయోజనం కలిగించే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తు ప్రజాస్వామ్య పని విధానాన్ని అమలు చేస్తూ సభ్యుల సంక్షేమ నిధి అందిన సూచన ల లో భాగంగా విద్య వైద్య రంగాల్లో సభ్యులకు చేయూతని అందించేందుకు పథకాలను ప్రారంభించిందని క్రమంగా వాటి పరిధిని 18 సంవత్సరాలుగా క్రితం సభ్యులకు వైద్య ఖర్చులను చెల్లించే పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసి నా అనుభవాలు అవసరాలు అవకాశాలు ప్రతిపదికగా దానిలో మార్పులు చేసుకుంటూ 25వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ వైద్య ఖర్చుల చెల్లింపు పథకంలో నాడు బ్యాంకు కేవలం కొద్ది సంఖ్యలో ఉన్న సభ్యులకు మాత్రమే వర్తించేది పైగా నాడు పాత విశాఖ జిల్లాలోని 10 బ్రాంచ్ లో మాత్రమే పరిమితమై ఉండేది ప్రారంభంలో 15 వేలతో ప్రారం పెంచుకొని తదుపరి సభ్యులు జీవిత భాగస్వామికి వర్తింపజేసిం అనంతరం సభ్యుల నుండి కొంత మొత్తాన్ని చందాగా స్వీకరించి 30 వేలకు నుండి 50 వేల రూపాయలు వరకు పెంపుదల చేసి జీవిత భాగస్వామి కూడా సభ్యులై ఉండే పథకంలో చేరితే ఐదుపులలో ఏ ఒక్కరైనా లక్ష రూపాయల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. 5 వేల కన్నా తక్కువ ఉన్న సభ్యులకు 30 వేల వరకు జీవిత భాగస్వామి కూడా అర్హత ఉంటే 60 వేల వరకు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు.దాదాపు 93 వేల మంది బ్యాంకు షేర్ హోల్డర్లు 34,390 మంది సభ్యులు ఈ పథకంలో చేరారని ప్రారంభంలో కొద్ది లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు అయిన ఈ పథకం ద్వారా నేడు కోట్ల రూపాయలలో సంస్థ ఖర్చు భరించి సభ్యులకు ఆసరాగా ఉన్న ఈ పథకం ద్వారా పరిమితంగానే ఉన్న స్వాంతన లభించడం సంతోషదాయకమని అన్నారు .ప్రస్తుతం ఈ పథకాన్ని కొన్ని బ్రాంచీల సభ్యులు బ్యాంకు సంస్థ మరికొన్ని బ్రాంచ్లలో న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారాను అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ కంపెనీ తన నియమాలలో మార్పులు చేయుటను గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలను అన్నిటిని మూడవ పక్షం ద్వారా అమలు చేస్తున్నామని సంస్థ సభ్యులకు కూడా అదే విధంగా చేయగలమని అన్నారు.35 సంవత్సరాల క్రితం మన బ్యాంకు ప్రారంభించిన మరొక ముఖ్యమైన సంక్షేమ పథకం సభ్యుల మరణించిన సభ్యుల కుటుంబాలకు అందించే ఆర్థిక సహాయం ఈ పథకం ప్రారంభించిన సందర్భంలో అంతిమ సంస్కారాల నిమిత్తం 2వేల రూపాయలు ఆర్థిక సహా యాన్ని తదుపరి దానిని 5 వేలకు పెంచారని తర్వాత సభ్య సమావేశాలలో సభ్యుల నుండి వచ్చిన సూచనలకు అనుగుణం గా సభ్యుల మరణించినప్పుడు కనీసం 5 వేల ఆర్థిక సహకారాన్ని అందించా లని ఐదు సంవత్సరాలు పూర్తి చేస్తున్న సభ్యులైతే వారి కుటుంబాలకు దానానికి సమానమైన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించి అమలు చేస్తున్న ఇందుకు గరిష్ట మొత్తం క్రమంగా 25 వేల రూపాయలు 40 వేల రూపాయలు 75 వేల రూపాయలకు చేరగా ప్రస్తుతం లక్ష రూపాయలు వరకు మరణించిన కుటుం బాలకు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఈ విభాగంలోనూ బ్యాంకు ద్వారా చెల్లిస్తున్న మొత్తం క్రమంగా పెరుగుతున్నది ప్రత్యేకంగా కోవిడ్ కాలంలో మన సభ్యుల మరణాలు కూడా పెద్ద ఎత్తున చోటు చేసుకోవడంతో 2019-20 లో 391 మంది మరణించగా కోవిడ్ మొదటి దశ 2020- 21లో 690 మంది మరణించారని,ఇక 2021-22లో ఏకంగా ఒక వేయి 46 మంది సభ్యులు మృతి చెందాతే వారి కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించారని అన్నారు. రెండు సంవత్సరాలలో సభ్యుల మరణాల సంఖ్య తగ్గి రెండు కోట్లు పెరిగాయని 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో కూడా 1194 మంది సభ్యులు మరణించిన వారి కుటుంబాలకు రెండు కోట్ల 32 లక్షల 44 వేల మొత్తాన్ని ఆర్థిక సహాయంగా అందించారని , ప్రమాదాలలో మరణించిన సభ్యులకు బ్యాంకు అదనంగా మరో 50 వేల చెల్లించినట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో 9 మంది ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు నాలుగు లక్షల 50 వేల రూపాయల మొత్తం సహాయంగా అదనంగా అందించారని కోవిడ్ కాలంలో 900 మంది వైద్య ఖర్చులు చెల్లించినట్లు తెలిపారు. కోవిడ్ సంక్షోభ కాలంలో మరణాలు రేటు గణనీయంగా పెరిగినందున సంక్షేమ నిధులు నిలువలు తగ్గాయి ఆ నిధులను పెంచుకొనేందుకు వివిధ మార్గాల్లో అన్వేషించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం వి గణేష్ పాల్గొన్నారు.